www.aksharadarbar.com
సోమవారం 07, అక్టోబర్ 2024

అక్షర దర్బార్

voice of the people

తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :207 | పేజీలు : 05 | వెల : 05

ఏసీబీకి చిక్కిన ఏఎస్సై

- రూ. 50 వేల లంచంతీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన మధుసూదన్‌రావు
- అరెస్ట్‌చేసి కోర్టులో హాజరుపర్చిన పోలీసులు

అవినీతి నిరోధకశాఖకు మరో అవినీతి చేప చిక్కింది. మల్కాజ్‌గిరి జిల్లాలో సోమవారం ఈ ఘటన జరిగింది. మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్‌రావు ఓ కేసు విషయంలో ఫిర్యాదుదారు నుంచి రూ. 50 వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈక్రమంలోనే ఇవాళ రూ. 50 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఏఎస్సై మధుసూదన్‌రావును అరెస్ట్‌చేసి నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు.

–అక్షర దర్బార్, హైదరాబాద్

- చర్చనీయాంశమైన పోలీసు ఇన్ స్పెక్టర్ల ట్రాన్స్‌ఫర్స్..
- పొలిటీషియన్‌తో సన్నిహితంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు
- నిబంధనలు విరుద్ధంగా పరిధి దాటి వెళ్లిన వైనం

హద్దులు దాటేంద్రు !

బదిలీ కాదు వేటు..?

- పనిచేసే చోట కాకుండా ఇతర ప్రాంతంలో ఎస్కార్ట్ విధులు
- ఓ ప్రజాప్రతినిధి సేవతో విదేశానికి వెళ్లి రావడంపై సీరియస్
- విచారణ తర్వాత నివేదిక అందగానే బదిలీ
- ఆచితూచి కొరడా ఝులిపిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝా
- మిల్స్ కాలనీ, ఇంతేజార్ గంజ్, గీసుకొండ ఠాణాలకు కొత్త సీఐలు

02

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా విధి నిర్వహణలో తనదైన ప్రత్యేకత చాటుతున్నారు. కొద్ది నెలల నుంచి దూకుడు పెంచిన ఆయన ఈ కమిషనరేట్ పరిధిలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై ఆచితూచి కొరడా ఝులిపిస్తున్నారు. ఇదే సమయంలో హద్దు మీరి ప్రవర్తిస్తున్న కొందరిపైనా ఇంక్వైరీ రిపోర్ట్ అందగానే వేటు వేస్తున్నారు. ఇటీవలి కాలంగా కమిషనరేట్ పరిధిలో జరిగిన పలువురు అధికారుల బదిలీలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టం అవుతుంది. వరంగల్ లో మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ గా పనిచేసిన మల్లయ్యను ఇటీవల బదిలీ చేశారు. ఆయన్ను మల్టీ జోన్-1 ఐజీపీకి అటాచ్ చేశారు. తాజాగా ఆదివారం రాత్రి కమిషనరేట్ పరిధిలో ఏడుగురు ఇన్ స్పెక్టర్లను బదిలీ చేస్తూ సీపీ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ సీసీఎస్ ఇన్ స్పెక్టర్ ఏ మహేందర్ ను గీసుకొండ, గీసుకొండ ఇన్ స్పెక్టర్ జి బాబులాల్ ను టాస్క్ ఫోర్స్, టాస్క్ ఫోర్స్ ఇన్ స్పెక్టర్ ఎస్ రవి కుమార్ ను కేయూసీ, కేయూసీ ఇన్ స్పెక్టర్ బి సంజీవ్ ను వరంగల్ సీఎస్బీ, వరంగల్ సీసీఎస్ ఇన్ స్పెక్టర్ ఒక రమేష్ ను మామునూరు పోలీసు స్టేషన్ ఇన్ స్పెక్టర్ గా బదిలీ అయ్యారు. మామునూరు ఇన్ స్పెక్టర్ ఎం రవికుమార్ ను మల్టీ జోన్-1 ఐజీపీకి సరెండర్ చేశారు. ఇంతేజార్ గంజ్ ఇన్ స్పెక్టర్ ఎం శివకుమార్ ను వరంగల్ సీసీఎస్ కు బదిలీ చేశారు. అయితే ఈ ఏడుగురు ఇన్ స్పెక్టర్లలో కొందరి బదిలీ తీవ్ర చర్చనీయాంశమైంది. పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ పొలిటిషియన్ తో సంబంధాలు నెరుపుతుండటం ద్వారా వారి కనుసన్నల్లో పనిచేస్తున్నారనే ఆరోపణలతో ప్రస్తుతం కొందరిపై బదిలీ వేటు పడినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

- అక్షరదర్బార్, నిఘావిభాగం :

డాల్ఫిన్ దవాఖానలో

బాలిక మృతి

- వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ
- కుటుంబ సభ్యుల ఆందోళన
- మృతదేహంతో ఆస్పత్రి ఎదుట బైఠాయింపు
- కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు..
- దవాఖానలో వరుసగా చిన్నారుల మరణాలు..
- నెలలో రెండో ఘటన..!
- యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

05

బదిలీల కసరత్తు!

రెవెన్యూశాఖలో తహసీల్దార్ల బదిలీలకు రంగం సిద్ధమైంది. అతి త్వరలోనే ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్దసంఖ్యలో తహసీల్దార్లకు స్థానచలనం కలగనుంది. రెవెన్యూశాఖలో పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని యూనియన్ నేతలు చాలాకాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ముఖ్య కార్యదర్శి నవీన్‌మిట్టల్‌ను కలిసి వినతిపత్రం కూడా అందజేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం హైదరాబాద్‌లో రెవెన్యూశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బదిలీల అంశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహసీల్దార్లను పూర్వ జిల్లాలకు పంపడంపై దసరాలోపు నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఈ మేరకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినట్లు తెలిసింది. మరోవైపు కోరుకున్న చోట పోస్టింగ్ కోసం కొందరు తహసీల్దార్లు ఇప్పటి నుంచే తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

— అక్షరదర్బార్, హనుమకొండ

- రెవెన్యూశాఖలో పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని యూనియన్ల నేతల డిమాండ్
- ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం
- రెవెన్యూశాఖలో ట్రాన్స్‌పర్స్‌కు రంగం సిద్ధం
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలువురు తహసీల్దార్ల బదిలీకి ఛాన్స్
- కోరుకున్న చోట పోస్టింగ్ కోసం పలువురు అధికారుల ప్రయత్నాలు
- ఆసక్తి రేపుతున్న బదిలీల అంశం

02

పట్టించుకోరా ?

- నిరాదరణకు గురవుతున్న దామరచెరువు
- కలగానే మిగిలిన మినీ ట్యాంక్ బండ్...
- మరో ప్రాంతానికి తరలిన టూరిజం బోటు..
- అధికారులు, పాలకుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న స్థానికులు..

05